సీఎం పర్యటనకు సంసిద్ధంగా ఉండాలి

- నేడు కొండారెడ్డిపల్లికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాక
- ఎస్పీతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ సంతోష్

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

వంగూరు, అక్టోబర్ 11 : ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మండలంలోని సీఎం స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి నేడు సీఎం రేవంత్‌రెడ్డి రాక సందర్భంగా శుక్రవారం కలెక్టర్ బాదావత్ సంతోష్ ఎస్పీ వైభవ్ రఘునాథ్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ సీఎం హోదాలో తొలిసారి కొండారెడ్డిపల్లికి సీఎం వస్తున్న సందర్భంగా సంబంధిత అధికారులు అప్రమత్తంగా వుండాలన్నారు. ప్రతి విభాగానికి ఒక అధికారిని నియమిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నామన్నారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించడంతో పాటు క్షమి కార్యక్రమం ముగించుకుని తిరిగి సీఎం వెళ్లేవరకు అధికారులు, పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. అనంతరం వివిధ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో సీఎం భద్రతాధికారి అదనపు ఎస్పీ లక్ష్మీకాంతరావు, అదనపు కలెక్టర్ దేవసహాయంతో ఇతర అధికారులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలకు మినీ ట్యాంక్‌బండ్ ముస్తాబు

- విద్యుద్దీపాలంకరణతో సుందరంగా ట్యాంక్‌బండ్
- జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 11 : దసరా వేడుకలకు జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్‌బండ్ ముస్తాబైంది. ప్రధాన రహదారి నుంచి సంతబజార్ మీదుగా ట్యాంకుబండ్‌కు వెళ్లే రహదారి విద్యుత్ దీపాల అలంకరణ ఆకట్టుకుంటోంది. బతుకమ్మ ఘాట్, బుద్ధుడి విగ్రహం ప్రధానంగా ప్రత్యేక అలంకరణతో నిలుస్తున్నాయి. ట్యాంక్‌బండ్ పొడవునా ఇరువైపులా విద్యుత్‌దీపాల అలంకరణ చూపరులను కనువిందు చేస్తోంది. కలర్‌ఫుల్ లైట్లతో బతుకమ్మ విగ్రహం, బుద్ధవిగ్రహాలను అలంకరించారు. 'లవ్‌ఎంజీకెఎల్' ఫొటో షూట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన పాలపిట్ట బొమ్మ ఆకట్టుకుంటోంది. బతుకమ్మ ఘాట్ ఎదురుగా సందర్శకులు, మహిళలు, ఆడిపాడేందుకు ఏర్పాటు చేసిన గ్రౌండ్ గ్రీనరీతో కనువిందు చేస్తోంది. వాటర్‌ఫాల్స్ వద్ద కలర్‌ఫుల్‌గా లైట్లను ఏర్పాటు చేయడంతో సందర్శకులు సెల్ఫీలు తీసుకుంటూ సంబురపడుతున్నారు. ఫొటోషూట్‌కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫేమ్‌లు ఆకట్టుకున్నాయి. సాయంత్రం నిర్వహించే క్షమీవృక్షం వద్ద ఏర్పాట్లను చేపట్టారు. ట్యాంక్‌బండ్‌లో సందర్శకుల కోసం బోట్‌ను ఏర్పాటు చేశారు.

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో వేడుకలకు సిద్ధమైన ట్యాంక్‌బండ్

విద్యుద్దీపాలతో అలంకరించిన ట్యాంక్‌బండ్

విజయదశమి అంటేనే విజయం

- జిల్లా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు : కలెక్టర్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 11 : దసరా(విజయదశమి) పండగ అంటేనే విజయానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ పండుగను, బతుకమ్మ వేడుకలను జిల్లా ప్రజలందరూ సంబురంగా జరుపుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ కోరారు. దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకొని తొమ్మిది రోజులపాటు దుర్గామాతను వివిధ అలంకరణలో పూజలు చేసి ఉపవాస దీక్షలు చేస్తారని, అనంతరం విజయదశమి(దసరా) రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని భక్తిభావాలు విరసిల్లేలా ఈ పండుగను జరుపుకోవడం ఎంతో శుభపరిణామమన్నారు. జిల్లాలోని ప్రజలందరూ దసరా పండుగను ప్రతిఒక్కరూ ఆనందోత్సవాల మధ్య జ రుపుకోవాలని కోరుతూ జిల్లా ప్రజలందరికీ విజయా లు కలగాలని కలెక్టర్ సంతోష్ ఆకాంక్షించారు.

లబ్ధిదారులకు ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, అక్టోబర్ 11 : పేదప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలో అభయ హస్తం పథకం ద్వారా మంజూరైన మహాలక్ష్మి ఎల్పీజీ గ్యాస్ లబ్ధిదారులకు ధ్రువపత్రాలను మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యంతో కలిసి ఎమ్మెల్యే నారాయణరెడ్డి మంజూరు చేశారు. గ్యాస్‌స్కీంను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, తాసీల్దార్ ఇబ్రహీం, షానవాజ్‌ఖాన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పండుగపూట పస్తులు పెడుతున్న ప్రభుత్వం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రఘువర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్, అక్టోబర్ 11 : తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు పస్తులు ఉంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది రైతులకు రైతు రుణమాఫీ కాలేదన్నారు. రైతుబంధుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కాలం చెల్లేవిధంగా చేసిందన్నారు. అప్పులు తెచ్చుకొని వ్యవసాయం చేస్తున్న రైతులు పండుగపూట పస్తులు ఉంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైన రైతుబంధు విడుదల చేసి పూర్తి స్థాయిలో రుణమాఫీ చేసి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఐమాస్ట్ లైట్లను ప్రారంభం

పెంట్లవెల్లి, అక్టోబర్ 11 : మండలంలోని గోప్లాపూర్‌లో ఎమ్మెల్యే నిధులతో ఏర్పాటు చేసిన ఐమాస్ట్ లైట్లను తాసీల్దార్ జయంతి ప్రారంభించి మాట్లాడారు. సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకుడు గోపాల్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్‌లు మహేశ్, బాలరాజు, నర్సింహా, వేణుగోపాల్, ఆంజనేయులు, సోమన్‌గౌడ్ ఉన్నారు. అనంతరం గ్రామంలో ఇటీవల ప్రమాదానికి గురైన శివశంకర్‌ను కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు.

ప్రతిభకు సన్మానాలు

బల్మూరు, అక్టోబర్ 11 : మండలంలోని అనంతవరం గ్రామంలో దసరా సందర్భంగా ప్రతిభ పొందిన వారి అనంత సాహితీపీఠం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం కాళీకాంబ ఆలయంలో పదోతరగతి, ఇంటర్ ప్రథమ స్థానంలో వచ్చిన వారికి పూలమాల, పోలీస్, లెక్చరర్ వివిధ రంగాల్లో ఉద్యోగాలు పొందిన వారికి ఘనంగా సన్మానించారు. అనంతరం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

లింగాల, అక్టోబర్ 11 : మండల కేంద్రానికి చెందిన కాట్రావత్ రఘుపతిరాథోడ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 2000–01లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న తోటిమిత్రులందరూ రూ.41,500 మిత్రుడి భార్య అలివేలకు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో రమేశ్, శ్రీకాంత్‌చారి, శివకుమార్, నరేశ్, భాస్కర్, గణేశ్, మల్లేశ్, రాంబాబు తదితరులు ఉన్నారు.

క్రీడలు ఆరోగ్యానికి ఎంతో అవసరం

బల్మూరు, అక్టోబర్ 11 : క్రీడలు ప్రతివ్యక్తి ఆరోగ్యానికి ఎంతో అవసరం ఉందని నిర్వాహకులు శివగౌడ్, భూపతిరావు అన్నారు. శుక్రవారం మండలంలోని జినుకుంట గ్రామంలో డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను వారు పరిచయం చేసుకున్నారు. అదేవిధంగా అనంతవరం, తదితర గ్రామాల్లో విజయదశమి సందర్భంగా ఆటలపోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

వెల్దండ, అక్టోబర్ 11 : మండల పరిధిలోని కొట్ర గ్రామంలో కొట్ర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన తాలూకాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామ మాజీ సర్పంచులు వెంకటేశ్వర్‌రావు, బాలాస్వామి, జంగయ్య, మాజీ ఎంపీటీసీ రాములు, సీనియర్ నాయకులు మల్లయ్య శుక్రవారం ప్రారంభించారు. స్నేహ సంబధాలు పెంపొందించడానికి క్రీడలు ఎంతో దోహద పడతాయని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

మాలల ఆత్మగౌరవ సభ వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ

అచ్చంపేట, అక్టోబర్ 11 : జిల్లా కేంద్రంలో ఈ నెల 27న జరిగే మాలల ఆత్మగౌరవ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లు శుక్రవారం అచ్చంపేటలో ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగే సభకు ఎంపీ, ఎమ్మెల్యేలు, దళిత మేధావులు హాజరుకానున్నట్లు అచ్చంపేట డివిజన్ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షుడు శ్రీశైలం తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాలలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు పంపిణీ

చారకొండ, అక్టోబర్ 11 : మండలంలోని జూపల్లిలో దసరా వేడుకలను పురస్కరించుకోని గాంధీ యువజన సంఘం, వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలస్థాయి వాలీబాల్ పోటీలు శుక్రవారం ముగిశాయి. మొదటి బహుమతి రంగాపూర్‌తండా జట్టుకు వెల్దండ సింగిల్ విండో చైర్మన్ భాస్కర్‌రావు రూ.10,116, ద్వితీయ బహుమతి జూపల్లి జట్టుకు సత్య హరిశ్చంద్ర ఫౌండేషన్ చైర్మన్ రూ. 5,116 అందజేశారు. కార్యక్రమంలో డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్యాయాదవ్, మాజీసర్పంచ్ సాయికుమార్, పరంజ్యోతి, వెంకటేశ్, ఇమ్రాన్, నరేశ్ పాల్గొన్నారు.

ఉమామహేశ్వరంలో అన్నదానం నిలిపివేత

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 11 : శ్రీశైల ఉత్తర ద్వారంగా బాసిల్లుతున్న ఉమామహేశ్వర ఆలయం లో దసరా పండుగను పురస్కరించుకొని ఈనెల 12, 13 తేదీల్లో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని నిలిపివేయ డం జరుగుతుందని ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి, కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. రెండురోజుల అనంతరం యథావిధిగా అన్నదానం ప్రారంభమవుతుందన్నారు.

సగర సంఘానికి సంపూర్ణ సహకారం అందిస్తా

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సగరసంఘం

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 11 : సగర సంఘానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి అన్నారు. నూతనంగా ఏర్పాటైన సగర సంఘం నూతన కార్యవర్గం సభ్యులు జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సగర సంఘానికి అవసరమై న తోడ్పాటును అందిస్తానని హామీ ఇచ్చా రు. తాపీ మేస్త్రీలు ఇతర కార్మిక రంగంలో స్థిరపడిన వారందరికీ ప్రభుత్వ పరంగా పథకాలు అందించడమే కాకుండా వారి అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సగర సంఘం బాధ్యులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా ప్రధానకార్యదర్శి సుధాకర్, కోశాధికారి రాజు, పట్టణఅధ్యక్షుడు బాలయ్య, జిల్లా మేస్త్రీల సంఘం అధ్యక్షుడు రాముడు, సలహాదారులు జాన కిరాములు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి ఘన సన్మానం

ఎస్సై జగన్‌మోహన్‌కు సన్మానిస్తున్న సగర సంఘం నాయకులు

మహబూబ్‌నగర్‌లోని జోగులాంబ గద్వాల ఏడో జోన్ పరిధిలో జరిగిన పోలీస్ మీట్‌లో ఉత్తమ సేవలకుగానూ అవార్డు లభించిందన్నారు. విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందన్నా రు. కార్యక్రమంలో సగర సంఘం అధ్యక్షుడు లింగస్వామి, ఉపాధ్యక్షుడు వెంకటస్వామి, జనరల్ సెక్రటరీ బాబుసాగర్, కోశాధికారి లక్ష్మన్‌సాగర్, లింగస్వామి, లక్ష్మణ్‌సాగర్, ప్రసాద్, అచితారెడ్డి, వెంకటస్వామి, జగదీశ్, వెంకట్ రాజు పాల్గొన్నారు.

లింగాల, అక్టోబర్ 11 : శాంతిభద్రతల పరిరక్షణలో ఉత్తమ సేవలకు గానూ బంగారు పథకాలు రావడంతో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జగన్‌మోహన్‌కు పోలీస్‌స్టేషన్‌లో అంబట్‌పల్లి సగరసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి

10 రోజుల్లో రూ.58 కోట్ల మద్యం అమ్మకాలు

తిమ్మాజిపేట, అక్టోబర్ 11 : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సగభాగాన మద్యం అమ్మకాలు కోట్లు దాటుదాతున్నాయి. ఏటికి ఏడు అమ్మకాలు పెరుగుతున్నాయి. టీజీబీసీఎల్ స్టాక్ పాయింట్ పరిధిలో దసరా సందర్భంగా మద్యం విక్రయాలు దాదాపుగా రూ.60కోట్లకు చేరుకున్నాయి. అక్టోబర్ ఒకటి నుంచి 11 వరకు స్టాక్‌పాయింట్ పరిధిలోని 153 మద్యం దుకాణాలు, 20 బార్లలో రూ.58.21 కోట్ల అమ్మకాలు జరిగాయి. పండగ సందర్భంగా శుక్రవారం ఏకంగా రూ.11.50 కోట్లు జరిగాయి. సుమారు లక్ష బీరు కేసులు, 47 వేల లిక్కర్ కాటన్ల విక్రయాలు జరిగాయి. గత ఏడాది ఇదే సమయంలో రూ.41.49 కోట్ల విక్రయాలు జరగడం గమనార్హం.

GOVERNMENT OF TELANGANA
PANCHAYAT RAJ DEPARTMENT
Office of the Dist. Panchayath Raj Engineer, PIU Division, Nagarkurnool.
Lr.No.ATO/Chit Tender/03/2024-25, Date10-10-2024

Name of the work	Name of the grant	Estimated Cast (Rs. in Lakhs	Remarks
Renovation to Residence cum camp office (First Ground floor and terrace) for Hon'ble MLA of Nagarkurnool Town & Constituency Head Quarters in Nagarkurnool (D)	SDF/ 2023 - 2024	7.50	
Construction of Sri Veeranjaneya Swamy Temple at Sirsangandla (V) of Charakanda (M)	SDF/ 2022 - 2023	10.00	
Construction School compound wall at Edulabavi (V) Amrabad (M), Nagarkurnool (d)	SDF/ 2023 - 2024	6.00	

From 10-10-2024 to 18-10-2024, Minimum (07) working days | Sd/- Dist. Panchayath Raj Engineer, PIU. Divn, Nagarkurnool

రైతులకు ఎందుకు అన్యాయం చేస్తుండ్రు

- మాజీ జైపాల్‌యాదవ్ సూటిప్రశ్న
- రైతుబంధులేదు.. రైతుబీమా లేదని విమర్శ

వెల్దండ, అక్టోబర్ 11 : రాష్ట్రంలో రైతు కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతు భరోసా పేరిట ఎకరాకు రూ.15వేలు ఇస్తామని రైతులను కాంగ్రెస్‌మోసం చేసిందన్నారు. రైతు కుటుంబాలకు వర్తించే రైతుబీమా ప్రీమియం చెల్లించకపోవడంతో రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రై తుబీమా ప్రీమియం చెల్లించడానికి ప్రభుత్వం వద్ద డ బ్బులు లేవా అని.. రైతులకు ఎందుకు అన్యాయం చే స్తున్నారని ప్రశ్నించారు. కల్వకుర్తికి ఇద్దరు ఎమ్మెల్యేలు అని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిగ్రేటెడ్ గురుకుల భవనాలు ఎందుకు మంజూరు చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రస్థాయిలో కొనసాగుతుందని, కేసీఆర్ హయాంలో 1.32 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. 6 గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక్క మహిళలకు ఉచిత బస్సు మినహాయిస్తే ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. రాష్ట్రంలో 66లక్షల మంది రై తులకు గాను కేవలం 32లక్షల మంది రైతులకే రుణమాఫీ చేశారని, మిగతా రైతులు ఏమి పాపం చేశారని ప్రశ్నించారు. అన్నిర కాల ధా న్యానికి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కల్వకుర్తి రైతాంగంపై ప్రేమఉంటే వెంటనే పాలమూరు –రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా సాగునీరు వచ్చేలా నిధులు కేటాయించాలన్నారు. సమావేశంలో నాయకులు మధుసూదన్‌రెడ్డి, ప్రభాకర్, నిరంజన్, ఆనంద్, హన్మంతు, జోగురవి, శ్రీ ను, మాజీ ఎంపీటీసీ నిరంజన్, సింగిల్‌విండొ డైరెక్టర్ శేఖర్ తదితరులు ఉన్నారు.

వెల్దండ: కొట్రలో అమ్మవారికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ప్రతిఒక్కరూ భక్తిభావంతో ఉండాలి

వెల్దండ, అక్టోబర్ 11 : ప్రతిఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మండలంలోని కొట్ర గ్రామంలో దుర్గామాత అమ్మవారిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం అమ్మవారు మహిషాసూరవర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తితోనే ప్రశాంతత లభిస్తుందన్నారు. అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ వెంకటేశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య, రాములు, గోపాల్‌రావు, బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, శేఖర్, ఆనంద్, రవి, శ్రీను తదితరులు ఉన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 11 : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కుర్మిద్ద గ్రామంలో పీడీఎస్ బియ్యం అక్రమంగా నిల్వ చేశారన్న సమాచారంతో సివిల్ సప్లై డీటీ రాఘవేందర్‌రెడ్డితో కలిసి దాడి నిర్వహించగా అక్కడ నిల్వ చేసిన మూడున్నర క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

బోయహక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా గుజ్జుల శేఖర్

వంగూరు, అక్టోబర్ 11 : బోయ హక్కుల పోరాట సమితి రాష్ట్రకార్యదర్శిగా మండలంలోని కొండారెడ్డిపల్లికి చెందిన గుజ్జులశేఖర్‌ను రాష్ట్రఅధ్యక్షుడు గోపి నియమించినట్లు శేఖర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ బోయల హక్కుల సాధన కోసం అవిశ్రాంత పోరాటం చేస్తానన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా ని యమించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

అమ్రాబాద్‌లో మండపంలో పూర్ణాహుతి హోమాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

మహిషాసుర మర్ధినిగా

కల్వకుర్తి, అక్టోబర్ 11: దేవి నవరాత్రోత్సవాలలో భాగంగా కల్వకుర్తిలో వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో మహిషాసుర మర్ధిని అలంకరణతో వాసవీమాత భక్తులకు దర్శనమిచ్చింది.



కల్వకుర్తిలో కన్యకాపరమేశ్వరిఆలయంలో మహిసాసుర మర్ధినిగా

ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు భూమిపూజ

- 100 కోట్లతో ఏర్పాటు
- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, ఎంపీ మల్లురవి

ఉప్పునుంతల, అక్టోబర్ 11 : పేదవిద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, ఎంపీ మల్లురవి అన్నారు. శుక్రవారం మండలంలోని రాయిచెడ్ శివారులో నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.100 కోట్లతో 20ఎకరాల్లో నిర్మించే పాఠశాలలో కులాలు, మతాల కతీతంగా నాణ్యమైనవిద్యను అందిస్తామన్నారు. ఈ యేడు రూ.5వేల కోట్లను విద్యకోసం ఖర్చు చేస్తున్నామన్నారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, ఓబీసీ, మై నార్టీ గురుకులాలను ఒకేచోట నిర్మించి మినీ ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆ ర్డీవో మాధవి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిత, ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ మాధవరెడ్డి, అనంతారెడ్డి, నర్సింహారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నర్సింహారావు, ఎంఈవో చంద్రశేఖర్, నర్సయ్యయాదవ్, గోపాల్‌రెడ్డి, రామనాథం, ఆనంద్, జగత్‌రెడ్డి, కాశన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ

అప్పాజిపల్లిలో బతుకమ్మ సంబురాలు

బతుకమ్మతో వస్తున్న మహిళలు

తిమ్మాజిపేట, అక్టోబర్ 11 : మండలంలోని అప్పాజిపల్లిలో శుక్రవారం సద్దుల బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. ఇంటింటి నుంచి బతుకమ్మలతో వచ్చిన మహిళలు స్థానిక విశ్వనాథ ఆలయం వద్ద బతుకమ్మలను పేర్చి సాంప్రదాయ పాటలతో బతుకమ్మలను వేశారు. సాయంత్రం నుంచి రాత్రి వరకు పాటలతో యువతులు, చిన్నారులు ఆడారు. ఈ సందర్భంగా మహిళలతో పాటు బతుకమ్మలతో వచ్చి ఆడిపాడారు. అనంతరం స్థానిక నర్సన్న గుట్ట సమీపంలో ఉన్న దేవుని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

సిద్ధిదాయినిగా శ్రీశైల భ్రామరి

ఉత్సవాల్లో పాల్గొన్నే మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి

శ్రీశైలం, అక్టోబర్ 11 : శ్రీశైల మహాక్షేత్రంలో దసరా మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. తొమ్మిదోరోజు మహర్నవమి సందర్భంగా భ్రామరి అమ్మవారిని సిద్ధిదాయిని రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలందుకున్నట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. సాయంత్రం అక్కమహాదేవి అలంకార మండపంలో అశ్వవాహనంపై ఆశీనులైన భ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లకు రుత్వికులచే శాస్త్రోక్త పూజలు జరిపించారు. ఆలయ ప్రాకారోత్సవంతోపాటు గ్రామోత్సవంలో అశ్వవాహనాధీశులైన స్వామి అమ్మవార్లకు అత్యంత సన్నిహితులైన చెంచు కళాకారులతో పాటు జానపదాలు, కోలాటాలు, బీరప్పడోలు, నందికోలు, బుట్టబొమ్మలు, ఢమరుకనాదాలు, కర్ణాటక డప్పు కళాకారుల వీరంగ నృత్యాలతోపాటు వివిధ రకాల కళారూపాలతో సందడితో ఉత్సవం కొనసాగింది. కాళరాత్రిపూజ మంత్రపుష్పంతో పాటు అమ్మవారికి ఆస్థానసేవ, ఏకాంతసేవలు జరిగాయి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

సింగారంలో కరెంట్ కష్టాలు..

మూడు రోజులుగా అప్రకటిత కోతలు

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 11 : మండలంలోని సింగారం గ్రామంలో మూడురోజుల నుంచి అప్రకటిత కరెంట్ కోతలు విధిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పండుగవేళ కరెంటు వేల పాళ్ల లేకుండా పోవడంతో దుర్గాదేవీ మండపాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేసుకున్నారు. రాత్రి 8దాటినా కరెంటులేదని రాత్రి వంటలు తయారు చేయడానికి మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కరెంటు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై అ చ్చంపేట విద్యుత్ ఏఈ ఆంజనేయులును ఫోన్ ద్వారా సంప్రదించగా ఆయన స్పందించలేదు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, LAYAKAT ALI S/o: USMAN ALI, Passport No : E 4629059 R/o : 11-10/A, Gundmal Village, Narayanpet - 509339. Changed my name as LAYAK ALI.
NT-MBNR

CHANGE OF NAME
★ I, MOHAMMED ABDUR RAHMAN S/o MOHAMMED ABDUL ALEEM, Passport No : K 6416703, R/o : 3-1-129/A, Makka Masjid, Veerannapet, Mahabubnagar - 509001, Changed my name as MOHAMMED ABDUL RAHMAN.
NT-MBNR

CHANGE OF NAME
★ I, JAMEELA W/o SHAIK RAFEEQ AHMED, R/o : 3-4-67, Madina Masjid, Mahabub Nagar - 509001, Changed my name as JAMEELA BEGUM
NT-MBNR

ఇల్లు అమ్మబడును
★ వనపర్తిలోని చాణక్య హైస్కూల్ సమీపంలో 227 చదరపు గజాలు గల ఇల్లు అమ్మకానికి ఉంది. సెల్: 8712121097 ను సంప్రదించండి.
NT-MBNR

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331785-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748